
Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 146 ఎడిటర్ : జి.రాజేష్ ట 20 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## రైల్వే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- మల్కాజిగిరి పరిధిలో 24 RUB, ROB పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఫతేనగర్‌లో వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు విస్తరించాలి
- రైల్వే అధికారులకు ఎంపీ ఈటల రాజేందర్ సూచనలు

2లో



## అరణ్యానికి సాంకేతిక రక్షణ కవచం

- అడవిలో ప్రతి కదలికపై నిఘాకు అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్
- కర్ణాటక నమూనా అటవీ పరిరక్షణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి
- ప్రతి అంగుళం అడవిని పరిరక్షించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థ
- ఈ-గస్తు తరహా మొబైల్ యాప్‌తో వ్యవస్థలో జవాబుదారీతనం



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న తరహా అత్యాధునిక సాంకేతిక పరిపాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి అంగుళం అటవీ భూమిని సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర
ఉప ముఖ్యమ ంత్రి వర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న అరణ్యారా మంలో కర్ణాటక తరహా అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు

మిగతా 2లో

## ప్రతి బోటు... ప్రతి మత్స్యకారుడి వివరాలు నమోదు చేయాలి



- ఘటన తర్వాత స్పందించడం కంటే.. ముందే అప్రమత్తంగా ఉండాలి
- సముద్రంలో వేటకు వెళ్లి గల్లైంతన
- మత్స్యకారుల ఆచూకీపై సీఎం చంద్రబాబు సమీక్ష

మిగతా 2లో

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

సముద్రంలో మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించేలా ఎస్‌ఓపీ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రతి బోటు, ప్రతి మత్స్యకారుడి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, వేటకు వెళ్లే వారి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటేనే అత్యవసర సమయాల్లో సత్వర సాయం అందించగలమని స్పష్టం చేశారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ

- మిగతా 2లో పేజిలో

## గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు శరవేగంగా శాశ్వత భవనాలు

- 4,500కు పైగా విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణాలు
- సొంత భవనాల్లోనే పీహెచ్ సీలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

2లో



## కమిషన్ ల కోసమే 22 ఏ జాబితా



2లో

- 30శాతం కమిషన్ల వసూళ్లపై జవాబివ్వాలి
- మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది



2లో

- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
- పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

## వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం



- ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకరాం ముఖ్యం
- సదరన్ జోనల్ కౌన్సిల్
- సమావేశంలో సిఎం చంద్రబాబు దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు
- రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం
- 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు
- ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం
- షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనపై త్వరిత నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి
- గోదావరి--కావేరి అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా వరద జలాల సద్వినియోగం
- కుప్పం మీదుగా బుల్లెట్ రైలు.. దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి మౌలిక వసతుల ప్రతిపాదనలు
- 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

మిగతా 2లో

## పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

- బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి రైతు బీమా రక్షణ పొందాలి
- అసెంబ్లీ వేదికగా రైతులకు మంత్రి
- కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు



అమరావతి ఐఎన్‌బిటైమ్స్

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అనిశ్చిత వర్షపాతం పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమా విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటల బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా పథకాన్ని సద్వినియోగం

- మిగతా 2లో

# జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఐ ఎన్ బి టైమ్స్ ఇబ్రహీంపట్నం ఆగస్టు 20:
జనహితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. జర్నలిస్టుల అత్యవసర అవసరాల కోసం రూ.2.5 లక్షలు అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇబ్రహీంపట్నంలోని వీటీపీఎస్ ఏఈ అసోసియేషన్ హాల్లో గురువారం నిర్వహించిన ప్రజా ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా ప్రతినిధులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ప్రజా ప్రెస్ క్లబ్ ఏడాది కాలంగా జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులోనూ ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెంది జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.
అత్యవసర నిధికి రూ.2.5 లక్షలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుతూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు జర్నలిస్టుల అత్యవసర నిధికి రూ.2.5 లక్షలు ప్రకటించారు. జర్నలిస్టులు ప్రమాదాల్లో గాయపడినప్పుడు, జర్నలిస్టు మిత్రుల కుటుంబాల్లో ఎవరైనా మరణించినప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ నిధి ద్వారా తక్షణ సహాయం అందించాలని సూచించారు. జర్నలిస్టు మిత్రులకు అన్ని సమయాల్లో అండగా ఉంటానని, అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జర్నలిస్టుల అత్యవసర నిధికి ఎమ్మెల్యే గారు నిధులు కేటాయించడం పట్ల ప్రజా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ వసంత కృష్ణప్రసాదు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి..



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 20 శేరిలింగంపల్లి ప్రతినిధి:
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారదోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, నవీన్ రెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సంతోష్ బిరాదర్, ఖలీమ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్‌కు పటిష్ఠ ఏర్పాట్లు

- ప్రతి విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ ఆగస్టు 20:
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఈ నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
గురువారం కలెక్టర్ లక్ష్మీశ యూపీఎస్సీ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఎన్.రాజేశ్వరరావుతో కలిసి కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో సివిల్స్ మెయిన్స్‌పై ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. కస్టోడియన్, లైజనింగ్ అధికారులతో పాటు వెన్యూ సూపర్వైజర్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, పోస్టల్, ప్రజా రవాణా, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనగా పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 124 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న పేపర్-1 ఎస్సే, 22న జీఎస్-1, జీఎస్-2, 23న జీఎస్-3, జీఎస్-4, 29న భారతీయ భాష, ఇంగ్లిష్, 30వ తేదీన ఆప్షనల్ సబ్జెక్టులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. బందోబస్తు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం తదితరాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూపీఎస్సీ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా అభ్యర్థుల ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా వివిధ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రానికి బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో కార్యాలయ మౌలిక సదుపాయాల బలోపేతం!

**కమిషనర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జి. సృజన.**






ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 20 శేరిలింగంపల్లి.
శేరిలింగంపల్లి జోన్‌లో కార్యాలయ పరిపాలనను బలోపేతం చేయడానికి ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందించడానికి ఒక కీలక అడుగు పడింది.
సీఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో పలు కీలక వసతులు, నూతన విభాగాలను ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి సేవల కోసం నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభించిన వసతులు. కార్యక్రమాలు: జోనల్ ఆఫీస్ లాబీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం శేరిలింగంపల్లి సర్కిల్ 150 అడుగుల జాతీయ జెండా ఆడిటోరియం శానిటేషన్ (పారిశుధ్య) విభాగం కార్యాలయం ఎస్‌డబ్ల్యూఎమ్ (ఘన వ్యర్థాల నిర్వహణ) విభాగం కార్యాలయంఆరోగ్య విభాగశీ కార్యాలయంఆఫీస్ పార్కులుఈ నూతన వసతులు, అత్యాధునిక యంత్రాలు క్షేత్రస్థాయి పనులను మరింత వేగవంతం చేస్తాయని అధికారులు తెలిపారు. ఇవి శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు మరింత సమర్థవంతంగా, వేగంగా పౌర సేవలను అందించడానికి కార్పొరేషన్ పనితీరును మెరుగుపరచడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జి. సృజన ఐఏఎస్ తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ అధికారులు. సిబ్బంది పాల్గొనారు.

## ట్రై సిటీలో ట్రాఫిక్ సమస్యలపై సీ పీ శ్వేత సమీక్ష



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగస్టు 20: వరంగల్ ట్రైసిటీలో ట్రాఫిక్ సమస్యలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత సూచించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సమావేశంలో బ్లాక్ స్పాట్లు, సిగ్నల్స్, ఆక్రమణలు, పార్కింగ్, రోడ్డు మరమ్మత్తులు, యూటర్న్ ల వద్ద సోలార్ లింకర్ల ఏర్పాటుపై చర్చించారు. రాత్రివేళ వెలుతురు లేని 159 ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప ఇండ్లలో గుప్పుమంటున్న గంజాయి వాసన.. పట్టించుకోని అధికారులు.. రోడ్డు పాలవుతున్న యువత.. ఆకస్మిక తనిఖీలు అవసరం..



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 20 శేరిలింగంపల్లి. శేరిలిం గంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప. పాపిరెడ్డి కాలనీల లో గుడుంబా మోజులో పడి యువత చెడిపోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజా యి. బెల్ట్ షాపులు యువత కు ప్రమా దకరంగా మారడంతో విచ్చలవి డిగా తాగి గృహకల్ప లోని కాలనీలలో యువత స్వైరవివాహారం చేస్తోందని. కాలనీవాసులలో భయాందోళనకు గురి చేయడంతో కొంతమంది ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నట్లు సమాచారం. పోలీసు యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకొని రాజీవ్ గృహకల్ప. పాపిరెడ్డి కాలనీలలో ఆల్కస్మికంగా తనిఖీలు చేపట్టి ఇలాంటి వ్యసనానికి పాల్పడిన యువకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## చెరువుబజార్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట ఆగస్టు 20 పురపాలక సంఘం పరిధిలోని చెరువుబజార్ ప్రాంతంలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ గురువారం పరిశీలించారు.
ఈ సందర్భంగా ప్రాంతంలోని పారిశుధ్య పరిస్థితులను పరిశీలించిన కమిషనర్ , ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో పంపులు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా, నిర్ణీత సమయానికి విధులకు హాజరై పంపింగ్ పనులు నిర్వహించాలని పిట్టర్ ప్రసాద్ కి కమిషనర్ సూచనలు చేశారు. పారిశుధ్య పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. నాగరాజు, పిట్టర్ శ్రీ ప్రసాద్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిసి ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




ఐ ఎన్ బి టైమ్స్,రామగుండం

ఆగస్టు 20:రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్ లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ--పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్థమెటిక్ ఢ రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్ లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్ ట్యూషాన్ నుండి యాకయ్య, కరీంనగర్ లోని కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి. రమేష్, బి.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ ఢ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్.సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్, జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి, పాలిటి సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని శ్రీ ఫైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు హైదరాబాద్ లోని హెచ్.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి రాజు లను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు.

# NH-167ఎ భూసేకరణపై సంయుక్త సర్వే



ఐ ఎన్ బి టైమ్స్ -- మాచర్ల ప్రతినిధి । ఆగస్టు 20

కంభంపాడు, మాచర్ల గ్రామాలకు చెందిన శ్రీ గాదె శ్రీనివాసరెడ్డి తదితరులు తమ భూమి ఎన్‌హెచ్-167ఎ రహదారి నిర్మాణం కోసం అదనంగా సేకరించబడిందని, అందుకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ పల్నాడు జిల్లా కలెక్టర్ నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో అర్జీ సమర్పించారు. ఈ అర్జీపై స్పందించిన జిల్లా కలెక్టర్, సంబంధిత భూమిపై జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి నివేదిక సమర్పించాలని మాచర్ల తహసీల్దార్‌తో పాటు నేషనల్ హైవే అథారిటీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మాచర్ల తహసీల్దార్, మండల సర్వేయర్‌తో కలిసి ఎన్‌హెచ్-167ఎ ఏఈ ప్రకాష్ సంయుక్తంగా భూమిని సర్వే నిర్వహించారు. భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, ఇతర వివరాలను పరిశీలించిన అనంతరం పూర్తి స్థాయి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించిన రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మాచర్లలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారుల చర్యలు

**కాలువ పోరంబోకు భూముల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు..**
**ఆక్రమణలు తొలగించేందుకు చట్టపరమైన చర్యలు**





ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి, ఆగస్టు 20: ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో మాచర్ల పట్టణంలో అధికారులు సంయుక్తంగా పరిశీలన చేపట్టారు. మాచర్ల పట్టణంలోని బ్రహ్మనాయుడు చెరువుకు వెళ్లే మార్గంలో ఉన్న సర్వే నంబర్లు 1155/2, 1156/2, 1157/2, 1158/2 పరిధిలోని కాలువ పోరంబోకు భూములను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత భూముల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గతంలోనూ ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు

.సదరు భూములు మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్నందున, ఆక్రమణలకు సంబంధించి తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల సర్వేయర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి, ఆక్రమణలను గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

హైదరాబాద్,ఆగస్ట్20:తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు.

# స్టేకు ముందు మంజూరైన చెక్కులను ఎందుకు ఆపేశారు

**మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్...**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20

తెలంగాణలో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు లక్షలాది మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచాయని, అలాంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగే భాద లేకుండా వాళ్ళ ఇళ్ళకి వెల్లి చెక్కులను అందజేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని, పెళ్లిళ్లు ముగిసి సంవత్సరం , రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికే మంజూరైన చెక్కులు చేతికి రాక పేద కుటుంబాలు ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టే రావడానికి రెండు నెలల ముందే మంజూరైన చెక్కులు కాబట్టి, వీటిని ప్రత్యేక ప్రాతిపదికన పరిగణించి కోర్టుకు పూర్తి వివరాలు సమర్పించి లబ్ధిదారులకు వెంటనే అందజేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని స్పష్టం చేశారు. హైకోర్టు స్టే ఆదేశాలు రాకముందే రెవెన్యూ శాఖ నుంచి మంజూరై, సంతకాలు పూర్తయిన చెక్కులను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. చెక్కులు సకాలంలో అందించి ఉంటే పేద కుటుంబాలకు ఎంతో మేలు జరిగేదని, ఇప్పుడు కోర్టు స్టే పేరుతో ఆ చెక్కులు నిలిచిపోయి లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో భాదితుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కొత్త క్రిమనల్ చట్టాలపై సమన్వయంతో సాగాలి

హైదరాబాద్,ఆగస్ట20:కొత్త చట్టాల అమలుకు పోలీసులు, న్యాయవ్యవస్థ, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్, వైద్య, జైళ్ల శాఖల మధ్య బలమైన సమన్వయం అవసరమని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే బాధితులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. జస్టిస్ మౌషుమీ భట్టాచార్య కొత్త చట్టాల అమలులో డిజిటల్ లిటరసీ అత్యంత అవసరమని, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లో తప్పులు, డూప్లికేట్ డేటా ఎంట్రీ వల్ల కేసుల్లో జాప్యం జరుగుతోందని సూచించారు. కొత్త క్రిమినల్ చట్టాల డిజిటలైజ్డ్ అమలుపై తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ, తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సమన్వయ సదస్సు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 మంది న్యాయ, పోలీస్, ప్రాసిక్యూషన్, జైళ్లు, ఫోరెన్సిక్, వైద్య శాఖల అధికారులు హైబ్రిడ్ విధానంలో సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. 'సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, డిజిటల్ ఎవిడెన్స్, ఎలక్ట్రానిక్ రికార్డులు, టైమ్ బౌండ్ ప్రొసీజర్స్‌కు ప్రాధాన్యం ఇస్తాయి' అని అన్నారు. డిజిటల్ ఎవిడెన్స్, డిజిటల్ కేస్ మేనేజ్‌మెంట్, నుంచి చార్జ్‌షీట్ వరకు ఆన్‌లైన్ ప్రక్రియలపై సదస్సులో ప్రజెంటేషన్లు ఇచ్చారు.

# 22 ఏ ముసుగులో ప్రజల ఆస్తులతో ఆటలు..

**సిబిఐ విచారణ జరపాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20

గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శేషాద్రి నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ పరిపాలనపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు ...ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి కాలయాపన తప్ప ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని.. 22 ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు చేర్చి నానా ఇబ్బందులుకు గురి చేస్తున్నారని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత జనవరిలో(దాదాపు 8నెలల క్రితం) కైతలాపూర్ లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపన కొరకు వచ్చినప్పుడు 22ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు ఉండడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆనాడే చెప్పానని.. కానీ ఇప్పుడు ఏమీ తెలియనట్టు అధికారులు తప్పుతో ఇదంతా జరిగిందని ఒక మంత్రి క్షమాపణ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.. ఇలా ప్రజల ఆస్తులు 22ఋ సెక్షన్ లో చేర్చి వారి దగ్గరికి వచ్చి ముడుపులు సమర్పించిన వారికి ఉపశమనం కలిగిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయని..దీనిపై కచ్చితంగా సి.బి.ఐ విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.. తెలంగాణలో కోటి ఎకరాలును ఈ 22 ఏ సెక్షన్ లో పెట్టడం వల్ల కచ్చితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ...ఇదా ప్రజాపాలన అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇదంతా కేవలం డబ్బులు దండుకోవడానికి తప్ప మరి ఏదీ లేదని ఇప్పుడు అధికారులు తప్పంటూ మాట్లాడటం ఎంతవరకు సమంజసము అని అన్నారు.. ఇప్పటికైనా అధికారులు మేల్కొని జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తులో మీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హితవు పలికారు ..ఉదాహరణకు కెపిహెచ్బి లోని వసంత్ నగర్ ,సర్దార్ పటేల్ నగర్ ,సి .బి. సి .ఐ .డి , సాయి నగర్,అలాగే ఆల్విన్ కాలనీ తులసి నగర్ ఇవన్నీ కూడా దాదాపు 50 సంవత్సరాల నుంచి పట్టా భూముల్లో ప్రజలు నివసిస్తున్నారని వీటిని కూడా 22ఎలో చేర్చడం ఏ ప్రాతిపదికన చేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు ...ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని ..దీన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.. ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా పక్కనపెట్టి చివరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు కూడా దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.. ఎన్నో కష్టనష్టాలను గూర్చి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీస్తే ఆ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.. దీనిపై కచ్చితంగా సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఇంత జరుగుతున్నా మాకు తెలియదు అధికారులు తప్పు అంటూ అనడం ప్రజలపై వీరికున్న చిత్తశుద్ధి మనకు అర్థమవుతుందని .. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు ఆయన హయాంలో జరిగిన ఫ్లైఓవర్లు ఆసుపత్రుల నిర్మాణాలను ఇప్పుడు ప్రారంభించడం తప్ప ఇంకేమీ లేదని...ఇప్పటికైనా ప్రజలు గ్రహించి వీరికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధారాలతో సహా మేము ఈ ప్రభుత్వం చేసిన ఘన కార్యాలు వివరిస్తామని ..రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వెళ్లడం ఆయనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన డబ్బులు సంపాదించుకోవడం తప్ప.. ఇంకేమీ లేదని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల పక్షాన లేకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున కచ్చితంగా పోరాటం సాగిస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు ,జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు ,సీనియర్ నాయకులు తులసీరావ్ తదితరులు పాల్గొన్నారు..